సాక్షి ప్రకాశం

శనివారం । 3 । ఆగస్టు । 2024



తాగునీరు, పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి

మున్సిపాలిటీల్లో తాగునీరు, పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. - 8లో..



వంటకు తంటా.. ఇంటింటా మంట

జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ధరలు పెరుగుతున్నా అదుపు చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
34/28

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. జిల్లాలో ఒకటి రెండు చోట్ల చిరుజల్లులు పడవచ్చు

న్యూస్‌రీల్

చిరుద్యోగుల తొలగింపును నిరసిస్తూ 5న ధర్నా

ఒంగోలు టౌన్: స్కీం వర్కర్ల తొలగింపులను నిరసిస్తూ ఈ నెల 5వ తేదీ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, యం.రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్కీం వర్కర్లు, చిరుద్యోగులపై వేధింపులు పెరిగిపోయాయని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో తక్కువ వేతనాలకు పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను, పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను, వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్లను అధికారపార్టీ గ్రామ నాయకుల ఒత్తిళ్లతో తొలగించడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. చిరుద్యోగుల పొట్టలు కొట్టడం దుర్మార్గం అన్నారు. కనీస వేతనాలు, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్లు , ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వమే స్వార్థ ప్రయోజనాలతో వారిని తొలగించడం విచారకరమని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా మాట వినకపోతే చిప్పకూడు తినిపిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే జిల్లాలో సుమారు వెయ్యి మందికి పైగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, మున్సిపల్ కార్మికులను తొలగించారని, అంగన్‌వాడీ ఆయాల పదోన్నతులను వెనక్కి తీసుకోవాలని శాసనసభ్యులు ఒత్తిడి చేయడం వేధింపుల తీవ్రతను తెలియజేస్తుందని తెలిపారు. ఈ వేధింపులు, అక్రమ తొలగింపులకు నిరసనగా చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా



టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు అర్బన్: బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని అందుకోసం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రకాశం భవనంలో బాల కార్మికుల నిర్మూలనపై ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక డ్రైవ్‌కు సంబంధించి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికులు లేని జిల్లాగా మార్చాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తుంటే వారిని ఆ పని నుంచి విముక్తులు చేసి పాఠశాలలకు పంపాలన్నారు. డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను విముక్తి కలిగించిన పిల్లలు బడికి వెళ్తున్నారా లేదా అని పర్యవేక్షించాలన్నారు. 14 ఏళ్ల వయసులోపు పిల్లలంతా బడిలో ఉండాలని ఆ దిశగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లల చదువుల కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించాలన్నారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ గాయత్రిదేవి, ఐసీడీఎస్ పీడీ మాధురి, డీఈఓ సుభద్ర, డీఎంహెచ్‌ఓ సురేష్‌కుమార్, పిల్లల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, సీడబ్ల్యూసీ చైర్మన్ రామాంజనేయులు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సునీల్‌కుమార్, పోలీసు శాఖ, కార్మిక అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాల కార్మిక నిర్మూలనపై జిల్లాలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులను శాశ్విత సర్దుబాటు చేయాలి

ఒంగోలు: ఎయిడెడ్ ఉపాధ్యాయులను శాశ్వత సర్దుబాటు చేయాలని ఏపీ టీచర్స్‌గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోదూరి వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విద్యాశాఖ అధికారులను కోరారు. వై.పాలెం , కొమరోలు, కంభం, మార్కాపురం, గిద్దలూరు, దొనకొండ, ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాల్లోని పలు ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు లేక ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నారన్నారు. ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు రోజుకో పాఠశాల చొప్పున తిప్పుతున్నారని, కొంతమంది అయితే ఎటువంటి పాఠశాలకు పంపకపోవడంతో ఖాళీగా ఉంటున్నారన్నారు. దీనివల్ల జీతభత్యాలు చెల్లిస్తూ యాజమాన్యానికీ, ఉపాధ్యాయులకు మధ్య మనస్పర్థలు సృష్టించి కాలయాపన చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులను విద్యాభ్యాసానికి దూరంగా చేశారని ఎన్నిసార్లు మండల విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా ఉందన్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో మిగులుగా తేలిన 151 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులను శాశ్వితంగా ప్రభుత్వ పాఠశాలల్లోకి సర్దుబాటు చేసి విద్యార్థులు ఉన్నచోట విద్యార్థులకు న్యాయం జరిగేలా ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. శాశ్విత పాఠశాలలకు సర్దుబాటు చేయాలని, విద్యార్థులు లేని ఎయిడెడ్ పాఠశాలల రికార్డులను మండల విద్యాశాఖ అధికారులు సమీప పాఠశాలకు అప్పగించి ఎయిడెడ్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.



జూలై నుంచి సెప్టెంబర్ మధ్య కాలం పులులకు ఏకాంత సమయం. ఈ మూడు నెలలు అవి జతకట్టే కాలం. అటవీ ప్రాంతంలో జన సంచారం కారణంగా వాటి ఏకాంతానికి భంగం వాటిల్లడమే కాకుండా సంతానోత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపే ఆస్కారం ఉంది. ఈ క్రమంలో పులుల సంరక్షణ కేంద్రాల్లో పర్యాటకుల సంచారాన్ని నిషేధిస్తున్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు పులుల సంచారానికి దూరంగా ఉండడంతో మూడు నెలల నిషేధాన్ని ఒక నెలకు పరిమితం చేశారు.



నల్లమలలో వెలసిన ఇష్టకామేశ్వరి ఆలయం

..ష్ సైలెన్స్.. టైగర్ రొమాన్స్!

- పులుల మేటింగ్ కోసం నల్లమలలో పర్యాటక ప్రాంతాలు మూసివేత
- సంతాన ప్రక్రియ స్వేచ్ఛగా సాగేలా అటవీ అధికారుల చర్యలు
- నెల రోజులపాటు మూతపడనున్న జంగిల్ సఫారీ
- ఎకో టూరిజం కేంద్రాలతోపాటు ఇష్టకామేశ్వరి ఆలయం కూడా..

పెద్దదోర్నాల:

నల్లమల అభయారణ్యంలో పులుల సంతతి పెరిగేందుకు అటవీశాఖాధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పులులకు ఆహారంగా ఉపయోగపడే జింకలు, దుప్పులు, అడవి పందుల పెరుగుదలకు అనుకూల ఆవాసం కల్పించడంతో పాటు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెద్దపులులు తమ సంతానోత్పత్తి ప్రక్రియను అనువైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో అడవి అంతా పచ్చబడి దట్టమైన చెట్లు పొదలతో నిండి ఉంటుంది. ఈ కాలంలోనే పెద్దపులులు తాము జత కట్టిన పులితో ప్రశాంతతతో సంచరిస్తుంటాయి. ఈ నేపథ్యంలో వాటి స్వేచ్ఛకు భంగం కలగకుండా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఎకోటూరిజం, జంగిల్ సఫారీని మూసివేస్తున్నారు. అయితే జంగిల్ సఫారీ, ఇష్టకామేశ్వరి ఆలయ ప్రవేశ మార్గాల్లో పులుల సంచారానికి ఎటువంటి ఇబ్బందులు లేవన్న కారణంతో ఈ నిషేధాన్ని నెల రోజులే విధించారు.

పులుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

నల్లమలలోని నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అతి పెద్ద అభయారణ్యంగా గుర్తింపు పొందింది. పులుల సంరక్షణలో నల్లమల ఓ రక్షణ ఛత్రం. రాష్ట్రంలో కర్నూలు, నంద్యాల, ప్రకాశం, గుంటూరు, పల్నాడు జిల్లాలలో నల్లమల విస్తరించింది. నల్లమలలో పులుల సంరక్షణకు అటవీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఆహారం, అనుకూల ఆవాసాలు కల్పించటంలో సఫలీకృతులయ్యారు. నల్లమలలో ప్రధాన మార్గాల్లో బేస్‌క్యాంపుల ఏర్పాటు, స్ట్రైకింగ్ ఫోర్స్ రెస్క్యూ బృందాలు, డాగ్ స్క్వాడ్ వంటి బృందాలతో సంరక్షిస్తున్నారు. నాగార్జునసాగర్ టైగర్ రిజర్వు ఫారెస్టులో 87 పెద్దపులులు ఉన్నాయి. నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2022 నాటికి 62 పులులు ఉండగా. ప్రస్తుతం ఎన్ఎస్‌టీఆర్‌లో 87 పెద్ద పులులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో పులుల సంతానోత్పత్తి పెరిగి వాటి సంతతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

ఇష్టకామేశ్వరి ఆలయం, జంగిల్ సఫారీ మూత

పులుల మేటింగ్ కాలం దృష్ట్యా నల్లమల అటవీ ప్రాంత పరిధిలోని ఎకో టూరిజం మూతపడనున్నాయి. గిద్దలూరు సమీపంలో ఉన్న పచ్చర్ల, ఆత్మకూరు సమీపంలో ఉన్న బైర్లూటి, మండల పరిధిలోని తుమ్మలబైలులో జంగిల్ సఫారీ తోపాటు యర్రగొండపాలెం మండల పరిధిలో ఉన్న ఇష్టకామేశ్వరి ఆలయం ఆగస్టు ఒకటో తేదీ నుంచి 30 తేదీ వరకు మూసివేశారు.

పులుల సంరక్షణకే తాత్కాలిక విరామం



పులుల సంరక్షణ కోసమే నెల రోజుల పాటు తాత్కాలిక నిషేదం విదిస్తున్నాం. వర్షాకాలంలో పులుల సంతానోత్పత్తి పక్రియ జరుగుతుంది. దీని వల్ల వాటి ప్రశాంతతను కాపాడేందుకే ఈ నిషేదం విధిస్తున్నాం. ఆగస్టు 1టవ తేదీ నుంచి సెప్టెంబర్ 30 తేదీ వరకు అభయారణ్యంలోకి పర్యాటకులు, సాదరణ పౌరులకు అనుమతులు ఉండవు.

– విశ్వేశ్వరరావు, రేంజి అధికారి, పెద్దదోర్నాల



తుమ్మలబయలు వద్ద ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ

మేటింగ్ ఇలా..

ఆడ, మగ పులుల ఏకాంతానికి కొన్ని రోజులు మాత్రమే అనుకూలంగా ఉంటుంది. సాధారణంగా ఆడపులి రాకను మగపులి 30 కిలోమీటర్లు దూరం నుంచే గుర్తిస్తుంది. ఆడపులి చెట్లను బరకడం, మూత్ర విసర్జన చేస్తుంది. వీటి ద్వారా విడుదలైన రసాయనాల వాసనను మగపులి గుర్తిస్తుంది. ఆడ పులితో మేటింగ్ తర్వాత వారం రోజులు ఉండి మగపులి వెళ్లిపోతుంది. గర్భధారణ సమయం 16 వారాలు. పులి సంతానోత్పత్తి కాలం 93 నుంచి 112 రోజులు. పులి పిల్లలు పెద్దవైనా 2 నుంచి 2.5 ఏళ్ల వయసొచ్చే వరకు తల్లిని వదిలిపెట్టవు. తమ పిల్లలను రహస్య ప్రదేశంలో ఉంచి కళ్లు తెరిచేంత వరకూ అత్యంత జాగ్రత్తగా ఉంటాయి. ఒక నెల తర్వాత వాటికి వేటాడడం నేర్పుతుంది. 18 నెలల పాటు అన్ని రకాల మెళకువలు నేర్పి వదిలేస్తుంది.

చాట్లమడ నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



ఎస్పీ దామోదర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: పెద్దారవీడు మండలం మద్దలకట్ట పంచాయతీలోని చాట్లమడ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ వర్గీయులపై దాడికి పాల్పడిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌తో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్డా రమేష్, జడ్డా సురేష్‌లను తమ పార్టీలోకి రావాలని టీడీపీ వర్గానికి చెందిన జడ్డా యోహాను, జడ్డా సీయోను, సుబ్బయ్య, కుమారిలు గత నెల 29వ తేదీ ఘర్షణకు దాడి చేశారని, వారిని హతమార్చాలన్న ఉద్దేశంతో కర్రలు నరికే మొద్దుకత్తితో నరికేందుకు ప్రయత్నించారని ఆయన ఎస్పీకి వివరించారు. ఈ సంఘటనపై బాధితులు పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎస్సై వెంకట సైదులు టీడీపీ నాయకుల జోక్యంతో కేసును కొట్లాట కేసు కింద నమోదు చేశారని, క్షతగాత్రులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కత్తితో దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో 10 కేసులు ఉన్నాయని, అటువంటి వాడిని రక్షించేందుకు ఎస్సై ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసు గురించి ఎస్సై తనపై ఉన్నతాధికారులు సీఐ, డీఎస్పీలకు కూడా సమాచారం ఇవ్వలేదన్నారు. వెంటనే ఈ కేసుపై సమగ్రంగా విచారణ జరిపి నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఏకుల మునలారెడ్డి, ఆవుల కోటిరెడ్డి ఉన్నారు.

తహశీల్దార్లకు పోస్టింగ్‌లు

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు అర్బన్: ఎన్నికల బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లి తిరిగి మన జిల్లాకు వచ్చిన తహశీల్దార్లకు పోస్టింగ్‌లు కేటాయించారు. ఆ మేరకు శుక్రవారం రాత్రి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 40 మంది తహశీల్దార్లకు పోస్టింగ్‌లు ఇచ్చారు. నాగులుప్పలపాడు మండల తహశీల్దారుగా కే ప్రవీణ్‌కుమార్, మద్దిపాడు తహశీల్దారుగా ఎం సుజన్‌కుమార్, చీమకుర్తి తహశీల్దారుగా ఆర్ బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహశీల్దారుగా వీ ఆదిలక్ష్మి, యర్రగొండపాలేనికి ఎం.హరిబాబు, పుల్లలచెరువుకు ఎండీ నయీమ్ అహ్మద్, త్రిపురాంతకానికి జీ శ్రీనివాస్, దోర్నాలకు పీ బాలాజి విశ్వనాథ్, పెద్దారవీడుకు పీ శైలేంద్రకుమార్, దొనకొండకు బీ రమాదేవి, కురిచేడుకు జీ రజనీకుమారి, ముండ్లమూరుకు ఎల్ లక్ష్మీనారాయణ, దర్శికి ఎం శ్రావణ్‌కుమార్, తాళ్లూరుకు పీ సింగారావు, ఒంగోలు ఎన్ వాసు, కొత్తపట్నంకు పీ మధుసూదనరావు, మద్దిపూడికి ఎం జ్వాలా నరసింహం, టంగుటూరుకు డీ సీతారామయ్య, పొన్నలూరుకు వీ పుల్లారావు, మార్కాపురానికి కే చిరంజీవి, తర్లుపాడుకు బీ జయవర్ధన్, కొనకనమిట్లకు ఏ సురేష్, పొదిలికి ఎంవీ కృష్ణారెడ్డి, కంభానికి వీ కిరణ్, గిద్దలూరుకు ఎం ఆంజనేయరెడ్డి, హనుమంతునిపాడుకు బీ దిలీప్‌కుమార్, వెలిగండ్లకు ఎం సువర్ణ, కనిగిరికి సీహెచ్ అశోక్‌కుమార్ రెడ్డి, పెదచెర్లోపల్లి సీహెచ్ ఉష, సీఎస్‌పురానికి డీ మంజునాథరెడ్డి, పామూరు బీవీ రమణరావులను తహశీల్దార్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

అదేవిధంగా కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ఎస్ ఉషారాణి, మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం డీఏఓగా కే రవీంద్రారెడ్డిని నియమించారు. కలెక్టరేట్‌లో మెజిస్టీరియల్ సూపరింటెండెంట్‌గా ఎస్ఎల్ నారాయణరెడ్డి, కో ఆర్డినేషన్ సూపరింటెండెంట్‌గా టీ రవి, ల్యాండ్స్–1 సూపరింటెండెంట్‌గా ఎం రాజ్యలక్ష్మి, ల్యాండ్స్–2 సూపరింటెండెంట్‌గా ఎస్ సంజీవరావు, ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో కేఆర్‌సీసీ స్పెషల్ తహశీల్దారుగా కేఎస్ఆర్ కృష్ణారావు, మార్కాపురం కేఆర్‌సీసీ స్పెషల్ తహశీల్దారుగా కే దాసులను నియమించారు.

వెదురుకు ఎదురే లేదు

- ఈ ఏడాది 100 హెక్టార్లలో నాటించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు
- 50 శాతం సబ్సిడీ ఇస్తుండటంతో ఆసక్తి చూపుతున్న రైతులు

ఒంగోలు సెంట్రల్: గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జిల్లాలో వెదురు సాగును ప్రోత్సహించేందుకు చేసిన కసరత్తు ఇప్పుడు ఫలిస్తోంది. జాతీయ వెదురు మిషన్ సహకారంతో ఉద్యానవన శాఖ ఆకర్షణీయమైన సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుండటంతో ఇప్పటికే జిల్లాలో కొందరు రైతులు వెదురు సాగులో రాణిస్తున్నారు. జిల్లాలో మద్దిపూడి మండలం కూచిపూడి, బేస్తవారిపేట, గిద్దలూరు మండలాల్లో కొందరు రైతులు వెదురు సాగు చేశారు. జిల్లా అధికారులు సైతం వెదురు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఆమోదం లభించిన వెంటనే కార్యాచరణకు ఉపక్రమించనుంది.

వెదురు సాగుకు ప్రతిపాదనలు:

వెదురు సాగు కోసం యూనిట్ కాస్ట్ సబ్సిడీ తదితర వాటిపై ప్రభుత్వం కోరిన మేరకు ఉద్యానవనశాఖ ప్రతిపాదనలు పంపారు. వెదురును గట్ల వెంట కానీ, పొలం మొత్తంకానీ సాగు చేయవచ్చు. మొదట 2024–25 ఏడాదికి ప్రయోగాత్మకంగా 5 ఎకరాల్లో గట్ల వెంట (బార్డర్ క్రాప్), మరో 100 హెక్టార్లలో ప్రధాన పంటగా సాగు కోసం ప్రతిపాదనలు పంపారు.



బేస్తవారిపేటలో సాగులో ఉన్న వెదురు తోట



కూచిపూడిలో వెదురు చెట్ల గురించి తెలుసుకుంటున్న రైతులు

సబ్సిడీ ఇలా...

వెదురు సాగును జాతీయ బ్యాంబూ మిషన్ ప్రోత్సహిస్తోంది. రెవెన్యూ సిబ్బంది లేదా గ్రామ పంచాయతీలు ప్రభుత్వ భూముల్లో బ్లాక్ ప్లాంటేషన్ తరహాలో చేపడితే 100 శాతం సబ్సిడీ లభిస్తుంది. రైతులు తమ పొలాల చుట్టూ (బార్డర్) లేదా పొలంలో (బ్లాక్ ప్లాంటేషన్) సాగు చేసుకుంటే హెక్టార్‌కు యూనిట్ కాస్ట్ రూ.1 లక్ష ఉండగా 50 శాతం సబ్సిడీ లభిస్తుంది. ఇక రానున్న రోజుల్లో వెదురు నర్సరీలను కూడా ప్రోత్సహించనుంది. 2 హెక్టార్లలో వెదురు నర్సరీ ఏర్పాటు చేసుకుంటే యూనిట్ కాస్ట్ రూ.50 లక్షలు, హెక్టార్‌లో నర్సరీ పెట్టుకుంటే యూనిట్ కాస్ట్ రూ.16 లక్షలు, అర హెక్టార్‌లో నర్సరీ పెట్టుకుంటే యూనిట్ కాస్ట్ రూ.10 లక్షలు, సబ్సిడీ 50 శాతం ఉంటుంది.

ఇవీ ప్రయోజనాలు...

జాతీయ మార్కెట్‌లో వెదురుకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. వెదురును కొయ్య బొమ్మలకు, పేపర్ తయారీకి ఉపయోగిస్తారు. ఎక్కువ పెట్టుబడితో ఎక్కువ నికరణ ఆదాయాన్ని ఇచ్చే పంట వెదురు. వెదురు అమ్మకం వల్లే వచ్చే లాభాలను పక్కన పెడితే ఇతరత్రా పంటలకు అనేక ప్రయోజనాలున్నాయి. గట్ల వెంట వెదురు మొక్కలు నాటుకుంటే ప్రధాన పంటలకు గాలుల నుంచి రక్షణతో పాటు భూమి కోతకు గురికాకుండా నివారిస్తుంది. వెదురు జీవిత కాలం 30 ఏళ్ల నుంచి 100 ఏళ్లు. ఎకరాకు రూ.20 వేలు పెట్టుబడి పెడితే ఏడాదికి రూ.2 లక్షల వరకు ఆదాయం ఉంటుంది. 3వ ఏడాది నుంచి దిగుబడి మొదలై 6వ ఏడాది నుంచి దిగుబడి గరిష్ట స్థాయికి చేరుతుంది.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వెదురు అటవీ జాతి మొక్క. దీనిని పొలాల చుట్టూ నాటుకోవచ్చు. పొలంలో పంటగా కూడా సాగు చేసుకోవచ్చు. గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వ భూముల్లో వెదురు మొక్కలు పెంచుకుంటే 100 శాతం సబ్సిడీ లభిస్తుంది. రైతులకైతే 50 శాతం సబ్సిడీ ఇస్తారు.

– వై గోపిచంద్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి, ఒంగోలు.

చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నాం

- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉనురుపాటి బ్రహ్మయ్య మాదిగ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు బ్రహ్మయ్య మాదిగ తదితరులు

ఒంగోలు: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉనురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడిలో మొదలైన ఉద్యమం గత 30 ఏళ్లుగా సాగిందని, సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది కార్యకర్తలు ఆత్మ బలిదానం చేశారన్నారు. వేలాదిమంది కార్యకర్తలు జైలుపాలై ఆత్మత్యాగాలతో కూడిన ఉద్యమాన్ని నిర్మించారన్నారు. పోరాడితే చివరకు న్యాయవ్యవస్థ ద్వారా వర్గీకరణ అంశం పరిష్కారం కావడం సంతోషదాయకం అన్నారు. 2004 నవంబరు 5న వర్గీకరణ సుప్రీంకోర్టులో రద్దయితే ఆనాటి నుంచి నేటి తీర్పు వరకు న్యాయపోరాటంలో ముందుండి కేసును విజయపథం వైపు నడిపించిన పంజాబ్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించినట్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా స్పందించి ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేసేందుకు సిద్ధం కావాలని కోరుతున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు నగరంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటిమాదిగ, మాధవ్ మాదిగ, కె.గరటయ్య మాదిగ, డొక్కా రాజు మాదిగ, పాల్‌రాజు మాదిగ పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పోలీసులా.. అయితే ఏంటి?

- రహదారిపై బైక్ అడ్డుపెట్టి మద్యం మత్తులో యువకుల రచ్చ
- నిలువరించబోయిన ఖాకీలపై పిడిగుద్దులు
- ఒంగోలులోని గోరంట్ల సెంటర్‌లో ఘటన

ఒంగోలు టౌన్: నగరంలో గొడవలు, ఘర్షణలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరొందిన గోరంట్ల సెంటర్‌లో ఇద్దరు యువకులు పోలీసులపై దాడి చేయడం సంచలనం సృష్టించింది. గోపాల్ నగర్‌కు చెందిన గంజి గోపి, మరో యువకుడితో కలిసి గోరంట్ల సెంటర్‌లో ఒక మెడికల్ షాపు ఎదురు రోడ్డుకు అడ్డుగా బుల్లెట్ బైక్ ఉంచి అల్లరి చేస్తున్నాడు. అదే సమయంలో జిల్లా పోలీసు కార్యాలయంలో పని చేసే కానిస్టేబుళ్లు మస్తాన్, నాగేంద్ర వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. పూటుగా మద్యం తాగిన గోపి, అతడి స్నేహితులు 'మాకే నీతులు చెబుతారా' అంటూ కానిస్టేబుళ్లను పిడిగుద్దులు గుద్దారు. పోలీసులమని చెబుతున్నా 'అయితే ఏంటి' అంటూ దాడి కొనసాగించారు. గోపి స్నేహితులు మరికొందరు రావడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరు యువకులు మహేంద్ర నగర్ రెండో లైన్ వద్దకు చేరుకోవడంతో అక్కడ ఏం జరుగుతోందోనని గందరగోళం ఏర్పడింది. టూటౌన్ పోలీసులకు రంగంలోకి దిగి బైక్‌తో పాటు నిందితుడు గోపిని అదుపులోకి తీసుకున్నారు. మరో యువకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. గోపిపై ఇప్పటికే రెండు కేసులున్నాయి.

పొగాకు గరిష్ట ధర కేజీ రూ.361



పొదిలిలో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పొగాకు బేళ్లు

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు రీజియన్ పరిధిలో శుక్రవారం పొగాకు గరిష్ట ధర కేజీ రూ.361 పలికిందని టుబాకో బోర్డు ఆర్‌ఎం లక్ష్మణ రావు పేర్కొన్నారు. రీజియన్ పరిధిలోని 11 కేంద్రాలకు 10,929 బేళ్లు రాగా 9,812 కొనుగోలయ్యాయని, 1117 బేళ్లను వివిధ కారణాలతో వ్యాపారులు తిరస్కరించారని వివరించారు. ఒంగోలు (పేర్నమిట్ట), వెల్లంపల్లి, ఒంగోలు–2, కొండపి, టంగుటూరు కేంద్రాల్లో 121వ రోజు వేలంలో 5210 బేళ్లు రాగా 4733 కొనుగోలయ్యాయని తెలిపారు. గరిష్ఠ ధర రూ.360, కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ.309.53 పలికిందని వెల్లడించారు. కందుకూరు–1, 2, కనిగిరి, డీసీ పల్లి, కలిగిరి, పొదిలి కేంద్రాల్లో 115వ రోజు వేలంలో 5719 బేళ్లు రాగా 5079 కొనుగోలయ్యాయని తెలిపారు. గరిష్ట ధర రూ.361, కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ.309.25 పలికిందని ఆర్‌ఎం పేర్కొన్నారు.

పోస్టల్ ఉద్యోగులను వదిలిన గ్రామస్తులు

- టంగుటూరు మండలం అనంతవరంలో రూ.20 లక్షలు గోల్‌మాల్!
- ప్రస్తుతానికి రూ.5 లక్షలు చెల్లించిన కుటుంబ సభ్యులు
- మిగిలిన సొమ్ము కూడా చెల్లిస్తామని రాతపూర్వక హామీ

టంగుటూరు: పేద ప్రజలు పోస్టాఫీసు ఖాతాల్లో దాచుకున్న నగదును పోస్టుమాస్టర్, సహాయక పోస్టుమాస్టర్ స్వాహా చేసిన సంఘటన టంగుటూరు మండలంలోని అనంతవరంలో వెలుగుచూసిన విషయం తెలిసిందే. టంగుటూరులోని అరుంధతి నగరకు చెందిన కొమ్ము సుందర్‌సింగ్, సహాయక పోస్టుమాస్టర్, మార్టూరుకు చెందిన సాయి శ్రీనివాసనాయక్ సుమారు రూ.20 లక్షలు కాజేసినట్లు సౌత్ సబ్ డివిజన్ పోస్టాఫీసర్ రవికుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్ ఎం.రవికుమార్ విచారణలో తేల్చారు. దీంతో ఆగ్రహించిన ఖాతాదారులు పోస్టుమాస్టర్, సహాయక పోస్టుమాస్టర్‌ను గురువారం రాత్రి పోస్టాఫీసు గదిలో ఉంచి తాళాలు వేశారు. రాత్రి 2 గంటలకు పోలీసులు రంగ ప్రవేశం చేసినా నిందితులను వదిలిపెట్టేందుకు గ్రామస్తులు అంగీకరించలేదు. శుక్రవారం వేకువజామున 5 గంటలకు నిందితుల కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు తెచ్చి ఖాతాదారులకు చెల్లించారు. మిగిలిన సొమ్ము చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో పోస్టల్ ఉద్యోగులు ఇద్దరినీ గ్రామస్తులు విడుదల చేశారు.

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం:
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ)
31-31-21, గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

ఫారం-17
(ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ నెం. 53 చూడండి)
సేల్ ప్రొక్లమేషన్ ప్రక్రియ పరిష్కారం కొరకు నోటీసు
R.P. No.619 of 2019 in OA No.940 of 2018
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గవర్నర్‌పేట బ్రాంచ్, విజయవాడ, కృష్ణా జిల్లా
వర్సస్
మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రైవేట్) లిమిటెడ్ మరియు ఇతరులు

కు:
(CD-1) మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రైవేట్) లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, కాథలిక్ కాంప్లెక్స్, ఎమ్ జి రోడ్డు, విజయవాడ.
(CD-2) శ్రీ. అవ్వా ఉదయ భాస్కర రావు, తండ్రి: వెంకట అప్పారావు, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రైవేట్) లిమిటెడ్, డి.నెం. 25-35-40, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520012.
(CD-3) శ్రీ. అవ్వా వెంకట శేష నారాయణరావు, వైస్ ఛైర్మన్, మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రైవేట్) లిమిటెడ్, డి.నెం. 25-35-40, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520012.
(CD-4) శ్రీ. అవ్వా వెంకట రామారావు, డైరెక్టర్, మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రైవేట్) లిమిటెడ్, డి.నెం. 25-35-40, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520012.
(CD-5) మెస్సర్స్. అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, డి.నెం.40-1-21/21, కాథలిక్ కాంప్లెక్స్, ఎమ్ జి రోడ్డు, విజయవాడ-520010.
(CD-6) మెస్సర్స్. అగ్రి గోల్డ్ ఫుడ్స్ అండ్ ఫార్మ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, పూర్వపు మెస్సర్స్ అగ్రి ఫార్మ్స్ లిమిటెడ్‌గా పిలువబడేది, డి.నెం.40-1-21/21, కాథలిక్ కాంప్లెక్స్, ఎమ్ జి రోడ్డు, విజయవాడ-520010.
(CD-7) మెస్సర్స్. అగ్రి గోల్డ్ ఫుడ్స్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.40-1-21/21, 4వ అంతస్తు, కాథలిక్ కాంప్లెక్స్, ఎమ్ జి రోడ్డు, విజయవాడ-520010.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన ఒ.ఎ. నెం. 940/2018 కు సంబంధించిన తేది 16.10.2020 నాటి రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ. 11,12,41,771/-తో పాటు తేది 30.08.2018 నుండి @13.70% భవిష్యత్తు వడ్డీతో పాటు వసూలు చేయుటకు చర్యలలో భాగంగా దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తుల అమ్మకం కొరకు ఆదేశించినారు.

పైన పేర్కొన్న సర్టిఫికెట్ డెటార్స్ / డిఫెండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు జారీచేసిన పదిహేను దినముల లోగా ఆ తరువాత ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ ప్రక్రియ ద్వారా పరిష్కరించబడును. మరియు దిగువ తెలిపిన ఆస్తులపై ఎటువంటి లోగా ఏదేని ఎన్‌కంబ్రెన్స్‌లు, ఛార్జీలు, క్లెయిమ్‌లు లేదా బకాయిలు ఉన్నట్లయితే దిగువ సంతకందారుని యొక్క దృష్టికి తీసుకురావల్సిందిగా కోరటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు:
షెడ్యూల్-బి & సి RSD 2761/2005 మరియు 2762/2005:
ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం మరియు పంచాయతీ, ఆర్.ఎస్. నెం. 1070/2, 1077, 1079, 1070/1, 1076 నందు మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్ పేరున గల ఎ. 23.44 సెంట్లు స్థలంతో ఫ్యాక్టరీ షెడ్లు, భవనాలు, పవర్ ప్లాంట్ మరియు మెషినరీ యావత్తు ఆస్తి. హద్దులు: ఐటెం నెం.I: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1070/2 నందు ఎ. 9.90 సెంట్లలో ఎ.2.00 సెంట్లు ఆస్తి. హద్దులు: తూర్పు: మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: ప్రభుత్వ భూమి, పడమర: మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్‌కు చెందిన భూమి, ఉత్తరం: రోడ్డు. ఐటెం నెం.II: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1077 లోని ఎ. 2.73 సెంట్లు ఆస్తి. హద్దులు: తూర్పు: అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్‌కు చెందిన భూమి, పడమర: అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, ఉత్తరం: సర్వే నెం. 1079 లోని భూమి. ఐటెం నెం.III: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1079 లోని ఎ. 5.53 సెంట్లు ఆస్తి. హద్దులు: తూర్పు: పోరంబోకు భూమి, పడమర: పోరంబోకు భూమి, దక్షిణం: పోరంబోకు భూమి, ఉత్తరం: పోరంబోకు భూమి. ఐటెం నెం.IV: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1070/1 లోని ఎ. 5.47 సెంట్లు ఆస్తి. హద్దులు: తూర్పు: పోరంబోకు భూమి, పడమర: పోరంబోకు భూమి, దక్షిణం: పోరంబోకు భూమి, ఉత్తరం: పోరంబోకు భూమి. ఐటెం నెం.V: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1076 లోని ఎ.1.44 సెంట్లు ఆస్తి. హద్దులు: తూర్పు: అగ్రి గోల్డ్ ఫార్మ్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: అగ్రి గోల్డ్ ఫార్మ్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, పడమర: అగ్రి గోల్డ్‌కు చెందిన భూమి, ఉత్తరం: అగ్రి గోల్డ్‌కు చెందిన భూమి. ఐటెం నెం.VI: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1076 లోని ఎ. 2.89 సెంట్లు ఆస్తి. హద్దులు: తూర్పు: మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: అగ్రి గోల్డ్ ఫార్మ్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, పడమర: అగ్రి గోల్డ్‌కు చెందిన భూమి, ఉత్తరం: అగ్రి గోల్డ్‌కు చెందిన భూమి. ఐటెం నెం.VII: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్‌ఆర్‌ఒ, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 1076 లోని ఎ. 3.38 సెంట్లు. హద్దులు: తూర్పు: మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: అగ్రి గోల్డ్ లిమిటెడ్‌కు చెందిన భూమి, పడమర: మెస్సర్స్. సింగరాయ హిల్స్ గ్రీన్ పవర్ జెన్‌కో (ప్రై) లిమిటెడ్‌కు చెందిన భూమి, ఉత్తరం: అగ్రి గోల్డ్ లిమిటెడ్‌కు చెందిన భూమి.
నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రతో విశాఖపట్నం వద్ద తేది.26-06-2024 న జారీచేయడమైనది
సం/- బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

దౌడు తీస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు

- ప్రతి పదిహేను రోజులకు ఓసారి పెరుగుతున్న ధరలు
- టోకు ధరలకు కళ్లెం వేయడంలో ప్రభుత్వాలు విఫలం
- ఆందోళనలో పేద, మధ్య తరగతి ప్రజలు
- తనిఖీలపై మౌనం దాల్చిన అధికార యంత్రాంగం



వంటకు తంటా.. ఇంటింటా మంట!

మార్కాపురం:

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు నెలలవుతోంది. అయినా ధరల నియంత్రణపై ఏమాత్రం శ్రద్ధ చూపలేదు. కేంద్రంతోపాటు రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం.. దౌడు తీస్తున్న ధరలకు కళ్లెం వేయడంలో విఫలం కావడంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడుతోంది. ప్రతి 15 రోజులకొకసారి మార్కెట్‌లో ధరలు పెరుగుతుండటంపై సామన్య ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ధరలు అదుపు చేస్తామని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చెప్పిన మాటలను జనం గుర్తు చేసుకుంటున్నారు.

జేబు ఖాళీ కావాల్సిందే..

మార్కెట్‌లో ఉప్పు, పప్పు దగ్గర నుంచి వంట గదిలో అవసరమయ్యే నిత్యావసర వస్తువుల ధరలన్నీ కొండెక్కి కూర్చున్నాయి. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు కౌంటర్లు ఏర్పాటు చేసినా ధర, నాణ్యత లేమి కారణంగా ప్రజలు వాటి వైపు వెళ్లడమే మానేశారు. జేబు నిండా డబ్బులు తీసుకెళ్లినా సంచి నిండా సరుకులు రావడం లేదన్నది మధ్య తరగతి ప్రజల ఆవేదన. ఐదుగురు వ్యక్తులున్న కుటుంబంలో గత నెలలో దాదాపు 4 వేల రూపాయలతో నిత్యావసర వస్తువులు



రాగా.. ఈ నెలలో అదనంగా మరో వెయ్యి రూపాయలు కలిపి రూ.5 వేలు ఖర్చుపెట్టాల్సి వస్తోంది. బియ్యం మినహా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 15 రోజుల వ్యవధిలో ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగింది. ప్రతి రోజూ అవసరమయ్యే పప్పు, ఉప్పు, చింతపండు, బెల్లం, చక్కెర, పేస్టు, సబ్బులు, నూనెలు, ఇతర వస్తువుల ధరలు పోటాపోటీగా పెరుగుతుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజలపై భారం.. సర్కారు తీరు ఘోరం

అదును చూసి విత్తనం వేయాలన్న చందంగా మార్కెట్‌ను శాసిస్తున్న వ్యాపారులు సమయం చూసి ధరలు పెంచుతున్నారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో నిత్యావసర వస్తువుల ధరలు పైపైకి పెరుగుతూ వెళ్లడమే అందుకు నిదర్శనం. కృత్రిమ కొరతను నిరోధించి, ధరలను అదుపు చేయాల్సిన వాణిజ్య, రెవెన్యూ, మార్కెటింగ్, తూనికలు కొలతల శాఖ అధికారులు మామూళ్లకు అలవాటు పడి మిన్నకుండిపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా బడా వ్యాపారులు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్నారు. ప్రభుత్వాలు స్పందించి ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధరల పెరుగుదల ఇదిగో ఇలా..

నిత్యావసర వస్తువు	20 రోజుల క్రితం ధర(రూ.లో)	ప్రస్తుత ధర(రూ.లో)
శనగబేడలు	65	90
వేరుశనగపప్పు	110	120
తెల్లగడ్డలు	200	200
కందిపప్పు	170	175
ఎండుమిర్చి	200	210
మినపగుండ్లు	120	130
కొబ్బరి	200	220
ధనియాలు	200	220
బెల్లం	50	60
చక్కర	44	50
చింతపండు	120	140

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి



గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెరుగుతున్న ధరలను అధికారులు నియంత్రించాలి. ధరలపై అధికారుల నియంత్రణ పోయింది. అధికారులు తనిఖీలు నిర్వహించి పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో నిత్యావసర వస్తువులను ఉంచాలి.

– రఫీ, సీఐటీయు జిల్లా కార్యదర్శి, మార్కాపురం

నాణ్యత, నమ్మకానికి భరోసా భారతి సిమెంట్

ఒంగోలు: నాణ్యతలో మేటిగా, ప్రజల నమ్మకానికి చక్కటి భరోసాగా భారతి సిమెంట్ గుర్తింపు సాధించిందని భారతి సిమెంట్ ఉపాధ్యక్షుడు(మార్కెటింగ్) ఎంసీ మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వీకేబీ రెస్టారెంట్‌లో నిర్వహించిన జిల్లా డీలర్ల వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుంచి వినియోగదారుల నమ్మకాన్ని చూరగొంటూ విశేష ఆదరణ పొందుతోందన్నారు. ఇంజినీర్ లూయిస్ వికాట్ 1817లో సిమెంట్ తయారీని కనుగొన్నారన్నారు. వికాట్ సంస్థ ఆధ్వర్యంలోనే దేశ వ్యాప్తంగా 16 సిమెంట్ పరిశ్రమలు, 267 రెడీమిక్స్, 72 కంకర యూనిట్లు నెలకొల్పారని వివరించారు. ఏడాదికి 50 లక్షల టన్నుల ఉత్పత్తిని కంపెనీ సాధిస్తోందని, జర్మన్ టెక్నాలజీ, రోబోటిక్ ల్యాబొరేటరీ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారతి సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నామని పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తూ అండగా నిలుస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. భారతి సిమెంట్ సంస్థ ఉపాధ్యక్షుడు(మార్కెటింగ్) టి.కొండల్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ఏవీ జయవర్ధన్‌రెడ్డి, డీజీఎం(టెక్నికల్ సర్వీసెస్) సి.ఓబుల్‌రెడ్డి, ఒంగోలు



సమావేశాన్ని ప్రారంభిస్తున్న మల్లారెడ్డి

డిప్యూటీ మేనేజర్ ఎస్‌వీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని భారతి సిమెంట్ ఉత్పత్తుల నాణ్యత, వినియోగదారులను ఆకర్షించడానికి గల కారణాలను వివరించారు.

సీఎస్‌పురం తహసీల్దార్ సస్పెన్షన్

- మునునూరు వీఆర్‌ఓపైనా వేటు
- అక్రమ మ్యుటేషన్ నేపథ్యంలో చర్యలు

సీఎస్‌పురం(పామూరు): అక్రమ మ్యుటేషన్ చేసిన ఘటనలో సీఎస్‌పురం తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, మునునూరు గ్రామ వీఆర్‌ఓ డి.శ్రీనివాసులును సస్పెండ్ చూస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె గ్రామానికి చెందిన చావా చంద్రశేఖర్ తన భూమిని తహసీల్దార్, వీఆర్‌ఓ ఇరువురు అక్రమంగా మరొకరి పేరు మీద మ్యుటేషన్ చేశారని గత నెల 2వ తేదీన సీఎస్‌పురం వచ్చిన జేసీ గోపాలకృష్ణకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని కనిగిరి ఆర్డీఓను జేసీ ఆదేశించారు. చంద్రశేఖర్‌కు చెందిన 1.48 ఎకరాల భూమిని తహసీల్దార్, వీఆర్‌ఓ అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తికి అక్రమంగా మ్యుటేషన్ చేశారని గుర్తించిన ఆర్డీఓ.. ఆ మేరకు కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారు. దీంతో తహసీల్దార్, వీఆర్‌ఓలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు అర్బన్: జిల్లాలోని మున్సిపాలిటీల్లో తాగునీరు, పారిశుద్ధ్య పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల అధికారులతో సమావేశం నిర్వహించారు. స్థానిక నీటి వనరులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజి నిర్వహణ, సీసీ రోడ్లు నిర్మాణాలు, విద్యుద్దీకరణ, సుందరీకరణ పనులకు సంబంధించి ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులు, భవిష్యత్తు ప్రణాళికలు, అందుబాటులో ఉన్న నిధులు, తదితర అంశాలపై మున్సిపాలిటీల వారీగా సమీక్షించారు. సంబంధిత అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. వర్షాకాలంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలన్నారు. అనుమతులు లేని రియల్ ఎస్టేట్ వెంచర్లపై,



మున్సిపాలిటీల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో ఒనుడా వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, ప్లానింగ్ అధికారి హిమబిందు, ఓఎంసీ కమిషనర్ జస్వంతరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ మహమ్మద్ జాని, మున్సిపాలిటీల కమిషనర్లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

పంతానికి పోయి ప్రాణం మీదకు తెచ్చుకుంది

- కూతురు చదువు విషయంలో భార్యాభర్తల మధ్య వివాదం
- ఎలుకల మందుతో బెదిరించాలనే ప్రయత్నం వికటించి భార్య మృతి

చీమకుర్తి: కూతురును ఇంజినీరింగ్ చదివించేందుకు దూర ప్రాంతం పంపవద్దని తల్లి, మంచి కాలేజీ బాగా చదువుకుంటుందని తండ్రి.. ఒకరితో ఒకరు పంతానికి పోయారు. చివరకు భర్త మాటే పైచేయి కావడంతో ఎలుకల మందు తాగి బెదిరించాలని చేసిన ప్రయత్నం వికటించి భార్య మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంతనూతలపాడు పట్టణంలోని గానుగపాలెంలో నివాసం ఉంటున్న రైస్ మిల్లు యజమాని బూదాటి శ్రీనివాసరావు, ఉమాదేవికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. చిన్న కుమార్తె ఇంటర్ విజయవాడలో చదువుతోంది. పంజాబ్ రాష్ట్రంలోని ఛండీఘడ్‌లో పెద్ద కుమార్తెకు ఇంజినీరింగ్ సీటు వచ్చింది. అంత దూరం పంపించవద్దని తల్లి బూదాటి ఉమాదేవి (37) పట్టుబట్టింది. మంచి కాలేజీ, పిల్ల భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశంతో తండ్రి భార్య మాట వినలేదు. చివరకు పెద్ద కుమార్తెను ఛండీఘడ్‌లో చేర్పించారు. చెప్పిన మాట వినలేదని గత నెల 29న వేకువ జామున కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలుపుకొని తాగింది. ఆ సమయంలో రైస్ మిల్లు వద్ద ఉన్న భర్తకు, ఛండీఘడ్‌లో ఉన్న కుమార్తెకు ఫోన్ చేసి చెప్పింది. హుటాహుటిన భర్త శ్రీనివాసరావు తన భార్యను ఒంగోలు ప్రైవేటు ఆస్పత్రికి తీసుకుపోయారు. పరిస్థితి విషమించటంతో మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి పోలీసులు మృతురాలి స్టేట్‌మెంట్ ప్రకారం ఇచ్చిన రిపోర్ట్ మేరకు సంతనూతపాడు ఎస్సై దేవకుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



బూదాటి ఉమాదేవి(ఫైల్)

జ్యోతిర్లింగ యాత్రకు
ప్రత్యేక టూరిస్ట్ రైలు



విలేకరుల సమావేశంలో జ్యోతిర్లింగ యాత్ర బ్రోచర్‌ని విడుదల చేస్తున్న ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ యం.రాజా

ఒంగోలు టౌన్: దేశంలోని ప్రసిద్ధి చెందిన సప్త జ్యోతిర్లింగ యాత్రకు భారతీయ రైల్వే అనుబంధ సంస్థ ఐఆర్‌సీటీసీ ప్రత్యేకంగా భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడుపుతున్నట్లు ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ యం.రాజా తెలిపారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో యాత్ర బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన జ్యోతిర్లింగ యాత్రకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 17వ తేదీ విజయవాడ నుంచి బయలుదేరే ఈ టూరిస్ట్ రైలు ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్ దేవాలయాలు, ద్వారకలోని నాగేశ్వర్ దేవాలయం, సోమనాథ్ లోని సోమనాథ్ దేవాలయం, పూణేలోని భీమశంకర్ దేవాలయం, నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ దేవాలయం, ఔరంగాబాద్‌లోని గృష్ణేశ్వర్ దేవాలయం సందర్శించేలా ప్రయాణిస్తుందని తెలిపారు. ఇందుకుగాను స్లీపర్ క్లాస్‌కు ఒక వ్యక్తికి రూ.20,590, థార్డ్ ఏసీ రూ.33,015, సెకండ్ ఏసీ రూ.43,355 నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్యాకేజీలో రైలు ప్రయాణంతో పాటుగా హోటల్, ట్రాన్స్‌పోర్టేషన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కోచ్‌కు ఒక ఎస్కార్ట్, సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎల్టీసీని వినియోగించుకునే సౌలభ్యం ఉందని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాల కోసం 9281030714, 9281495848కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఐఆర్‌సీటీసీ టూరిజం వెబ్‌సైట్‌ను పరిశీలించవచ్చన్నారు. కార్యక్రమంలో ఐఆర్‌సీటీసీ అసిస్టెంట్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

MCA ADMISSIONS
■ ప్రముఖ విద్యా సంస్థలో MCA Seats కలవు. ప్రతి సంవత్సరం అతి తక్కువ ఫీజుతో సంప్ర : MCA, HOD, GUNTUR. ✆ 89779 58807, 93927 42978. [O-793748]

Real Estate

■ గుంటూరు అమరావతి రాజధాని ప్రాంతంలో CRDA Approvedతో Open Plots కలవు. సంప్రః 9912353046. స్పాట్ రిజిస్ట్రేషన్ [G-783003]

PLOT / FLAT FOR SALE
■ ఒంగోలు రైలుపేట భైరవునేని టవర్స్ ప్లాటునెం.G2 గ్రౌండ్ ఫ్లోర్ ఉత్తరం ఫేస్ 1200 చ॥అ 2BHK అమ్మకమునకు కలదు. సం॥ ✆ 85005 44977. [O-793811]
■ ఒంగోలు టౌన్ రాజీవ్ నగర్‌లో డబుల్ బెడ్‌రూమ్, త్రిబుల్ బెడ్‌రూమ్, షాప్స్ & ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర: 63029 67236 [C-800350]

BUILDING FOR SALE
■ ఒంగోలు టౌన్ VIP రోడ్‌లో 26 గదుల్లో నిర్మించిన మూడంస్తుల బిల్డింగ్ & షాప్స్‌తో కలిపి అమ్మబడును. 2-5 Crores సంప్ర: 63029 67236 [C-800349]

LAND FOR SALE
■ కనిగిరి SRO పెదచెర్లోపల్లి మం, పెద అలవలపాడులో 27 ఎ॥లు వ్యవసాయ భూమి అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్ కలదు. ఫోన్: 98491 25025, 97044 36501 [V-12448]

Wanted

■ PANASONIC సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభజ్ఞులైన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ ✆ 70935 51574, ఒంగోలు. [O-793749]
■ ప్రకాశం జిల్లా శింగరాయకొండలోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ నందు ఇంగ్లీష్, హిందీ, తెలుగు మరియు సోషల్ బోధించుటకు ప్రైమరీ & హైస్కూల్ టీచర్స్ కావలెను. అర్హులైన వారు సంప్ర॥ ✆ 70957 67709 [OA-284]
■ 7th to 10th ఇంగ్లీష్ సబ్జెక్టు Faculty కావలెను. మంచి జీతం + హాస్టల్ సౌకర్యం కల్పించబడును. శారద విద్యానికేతన్ హైస్కూల్, ఈస్ట్ గంగవరం తాళ్ళూరు. ✆ 99120 11805, 93982 16423 [O-793747]
■ ఒంగోలు నందు ప్రీ ప్రైమరీ స్కూల్‌లో పనిచేయుటకు Nursery, LKG : టీచర్స్ కావలెను. అర్హత మరియు ఆసక్తి గల వారు సంప్ర॥ ✆ 83094 26888. [O-793745]
■ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో ప్రారంభించు బ్రాంచీల కొరకు బ్రాంచి మేనేజర్లు, క్లర్కులు, ఆఫీస్ స్టాఫ్ కావలెను. అమరావతి మ్యారేజ్ బ్యూరో, కావలి. సెల్:87902 75481, 94941 46145(వాట్సప్). [N-1246144]
■ ఒంగోలు సిటిలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. అః 10th ఇంటర్, 8గం॥ డ్యూటీ. 13,000/-, వః 25–40సం॥ లోపు. 9502087373 [G-795961]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీ: 18K. ఫోన్: 9640258899, 9640468899 [H-796263]
■ Job Vacancy : YIP PVT LTD. Age : 18 to 45 Yrs. Qual. : 10th to Any Degree, Salary : 18000/- to 25000/- (Work From Home Available). ✆ 89789 45341. [M-1185373]
■ YIP PVT LTD recruits Male or Female Age 18 to 45, Qul: 10th to Any Degree, Salary 18000 and above work from home facility is available. 8121818692 [G-8976]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ : ఒంగోలు
90102 02762

క్లుప్తంగా

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాశాఖాధికారి బొర్రా వెంకటరత్నం

కొమరోలు: పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి బొర్రా వెంకటరత్నం తెలిపారు. స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యాజమాన్య కమిటీ ఎన్నికల నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంఈవో వెంకటరత్నం మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీ 7 గంటల నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఆరోజే సభ్యుల ఎన్నిక, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, ప్రమాణ స్వీకారం నిర్వహించాలని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి



డీఎల్‌పీఓను అభినందిస్తున్న ఈఓపీఆర్డీ మోహన్‌రెడ్డి, కార్యదర్శులు

మార్కాపురం: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు డీఎల్‌పీఓ భాగ్యవతి సూచించారు. శుక్రవారం ఈఓపీఆర్‌డీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నూతన డీఎల్‌పీఓను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు.

వాహన నిబంధనలు పాటించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

కొనకనమిట్ల: జాతీయ రహదారిపై కొనకనమిట్ల సమీపంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై మాధవరావు తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రజలకు శాంతి భద్రతలు, నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

సజ్జ, కంది పంటల పరిశీలన



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారులు

పొదిలి: నగర పంచాయతీ పరిధిలోని మాదాల వారిపాలెంలో రైతులు సాగు చేసిన సజ్జ, కంది పంటలను వ్యవసాయాధికారులు శుక్రవారం సందర్శించారు. దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ రైతులకు పలు సూచనలు చేశారు. కంది పంటలో వైరస్ తెగులు రాకుండా 40–50 రోజుల వ్యవధిలో సల్ఫర్ పిచికారీ చేయాలన్నారు. ఎండు తెగులు నివారణకు, గూడు పురుగు ఉధృతిని తగ్గించేందుకు వేపనూనె కషాయాలు వాడాలని చెప్పారు. వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ.. పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ–క్రాప్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వీఏఏ సుమన్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మురళీకృష్ణ

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ నాయకుడు, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, యూత్ నాయకులు టంగుటూరి వెంకట్రావుయాదవ్, కోటపాటి బ్రహ్మారెడ్డి, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, సీసీకేఆర్ శ్రీనివాసరెడ్డి, పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



అపార్ట్ మెంట్‌పై గుంపులుగా ఉన్న కోతులు



నివాసాల్లోకి చొరబడటమే..

పగబట్టిన వానరాలు



ప్రతి చోటా దర్శనం..



పిల్లలతో కలిసి సంచారం



చెట్టు కొమ్మలు విరుస్తున్న కోతి

- దర్శి పట్టణంలో కోతులు హల్ చల్
- నివాసాల్లో వారికి నిద్రలేకుండా చేస్తున్న కోతులు
- మొక్కలు, అరటి చెట్లు ధ్వంసం

దర్శి: పట్టణంలో కోతులు హల్ చల్ చేస్తున్నాయి. స్థానిక అద్దంకి రోడ్డులో షిర్డీ సాయి అపార్ట్‌మెంట్ ప్రాంతంలో ఒకే సారి వందకు పైగా కోతులు నివాసాల్లోకి వచ్చి వారిని భయ భ్రాంతులకు గురిచేయడం చేస్తున్నాయి. అపార్ట్ మెంట్ వెనుక వైపు నుంచి నేరుగా నివాసాల్లోకి వెళ్ళి మహిళలను, పిల్లలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇళ్ళ ముందు పెంచుకుంటున్న పూల మొక్కలు, అరటి చెట్ల కొమ్మలు విరగ్గొట్టి నానా యాగీ చేస్తున్నాయి. కోతుల బెడదతో రాత్రి సమయంలో నిద్రకూడా పోకుండా శబ్దాలు చేస్తున్నాయి. కిటికీలు కొట్టడం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అపార్ట్‌మెంట్ ప్రాంతాన్ని వదిలి వెళ్ళడం లేదు. ప్రతి రోజూ కోతులు చెట్లలో దాగి ఉంటున్నాయి. చుట్టు పక్కల నివాసాల్లో హల్‌చల్ చేస్తుండటంతో అవి కరుస్తాయని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుండి రక్షించాలని కోరుతున్నారు. వాటిని పట్టి అడవిలో వదిలి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన పోశం



వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడుతున్న నాయకులు



మాజీ సెం వైఎస్ జగన్‌ను కలిసిన మాజీ ఎంపీపీ మధుసూదన రెడ్డి

తాళ్లూరు (ముండ్లమూరు): వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా దర్శి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. దర్శిలో పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అండగా ఉంటారని మధుసూదనరెడ్డితో చర్చించారు. బూచేపల్లి కుటుంబాన్ని ప్రోత్సహిస్తూ, వారికి సహకరించాలని సూచించారు. మాజీ సీఎంను కలిసిన వారిలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

మాజీ సీఎం జగన్‌తో భేటీ

దొనకొండ: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని శుక్రవారం దొనకొండ మాజీ జెడ్పీటీసీ, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, తాల్లూరు మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మధుసూధన రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా, నియోజకవర్గ, మండలాల్లో పార్టీ విషయాలు వివరించారు. ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి కార్యకర్తలకు భరోసా ఇస్తున్నాడని వారు జగన్ దృష్టికి తీసుకెళ్ళారు. భవిష్యత్ మనదే అని.. ధైర్యంగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో పర్యటించి కార్యకర్తలకు మనోధైర్యం నింపుతామని జగనన్న హామీ ఇచ్చారు. బూచేపల్లి వెంకాయమ్మకు, శివప్రసాద రెడ్డికి అండగా ఉండాలన్నారు. జగనన్నను కలిసిన వారిలో జిల్లా యూత్ కార్యదర్శి నరసారెడ్డి, షేక్ నూర్ అహమ్మద్, మరి కొంత మంది నాయకులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈవో శామ్యూల్‌జాన్

పుల్లలచెరువు: మండలంలోని ఐటీ వరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో శామ్యూల్ జాన్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో మెనూ అమలు చేయాలని చెప్పారు. ప్రతిరోజూ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరంగా భోజనం తయారు చేసి అందజేయాలన్నారు. నాణ్యతా లోపాలుంటే హెచ్‌ఎంలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ విద్యార్థులకు భోజనం అందజేసేముందు ఉపాధ్యాయులు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు అందజేయాలని సూచించారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్



జూదరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని లక్కవరం గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న ఏడు మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ కె. విజయకుమార్ తెలిపారు. గ్రామ శివారు ప్రాంతంలో కోత ముక్క ఆడుతున్నారని సమాచారం అందడంతో దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పది సెల్‌ఫోన్లు, 75640 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పంట నమోదుపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి బుజ్జిబాయి

పెద్దారవీడు: పంట నమోదుపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి కె.బుజ్జిబాయి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు కలిసి పంట నమోదు చేయాలన్నారు. సర్వేయర్ పంట సాగు సర్వే నంబర్‌ను గుర్తించగా, గ్రామ రెవెన్యూ అధికారి రైతును గుర్తించిన తర్వాత గ్రామ వ్యవసాయ సహాయకులు పొలంలో ఏ పంట సాగు చేశారనే విషయం మొబైల్ యాప్‌లో నమెదు చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కె.దాసు మాట్లాడుతూ పంట నమోదు చాలా ముఖ్యమైనదని, దీని వలన రైతులకు పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాలు వర్తిస్తాయని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు పంట నమోదుపై నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు. మండలంలో మొత్తం 1,023 మందికి కౌలు రైతు కార్డులు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 235 మందికి మాత్రమే కౌలు రైతు కార్డులు చేశామని, త్వరగా టార్గెట్ పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు, వీఏఏలు పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి చర్యలు



మాట్లాడుతున్న సీఎఫ్ఓ నాగలక్ష్మి

ముండ్లమూరు: రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ రాయితీలు అందేలా చూడాలని సీఎఫ్ఓ ఆర్. నాగలక్ష్మి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఏఓ ఎండీ ఫరూక్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మండలంలోని పసుపుగల్లులో ఎలైడ్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తద్వారా రైతులు పండించిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే వీలుంటుందని చెప్పారు. దళారుల బారి నుంచి రైతులను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వీఏఏ బాలవెంకటయ్య, ఎంపీఈఓ నరేంద్ర, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

ఘనంగా మాస శివరాత్రి పూజలు



శ్రీ కాళహస్తీశ్వరస్వామి మూలవిరాట్



శ్రీజ్ఞానప్రసూనాంబ మూలవిరాట్

కురిచేడు: మాస శివరాత్రి సందర్భంగా స్థానిక శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి సుబ్బారావు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. వేకువజామున 4 గంటల నుంచి భక్తులు ఆలయానికి చేరి ప్రత్యేక పూజలు చేయించారు. శ్రీ కాళహస్తీశ్వరునికి ఏకాదశ మహారుద్రాభిషేకాలు, శ్రీజ్ఞానప్రసూనాంబకు కుంకుమార్చనలు చేశారు. అనంతరం స్వామి వార్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

కొనకనమిట్ల ఎస్సీ కాలనీల్లో దాహం కేకలు

కొనకనమిట్ల: మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎస్సీ కాలనీలకు గత 15 రోజులుగా సాగర్ నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో తాగునీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు సాగర్ నీరు సరఫరా కాక, మరోవైపు బోర్లు కూడా పనిచేయకపోవడంతో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. కనీసం వాడుక నీటికి కూడా ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు ఎస్సీ కాలనీల్లో 450 ఇళ్లు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సక్రమంగా మంచి నీరు అందించాలని కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై హర్షం

కొనకనమిట్ల: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక గుజ్జుల యలమందారెడ్డి స్మారక భవనంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు యద్దనపూడి చినవిలియమ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విలియమ్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి తగిన గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, రాజు, మంచికల చినకోటేశ్వరరావు, నిశనం డేవిడ్, గొంగటి కరుణయ్య, విజయ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: మాదిగ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం పొదిలిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాప్టిస్టుపాలెం నుంచి చిన్న బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడ్డారు. ఏబీఎం పాఠశాల వద్ద అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల నెహేమియా, ఐజక్, మండల శాఖ అధ్యక్షుడు పందిటి రవీంద్ర బాబు, ప్రజా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల ఉప వర్గీకరణ కోటా రాజ్యాంగబద్ధమే

గిద్దలూరు రూరల్: ఎస్సీ, ఎస్టీల ఉప వర్గీకరణ కోటా రాజ్యాంగ బద్ధమేనని ఆయా వర్గాల్లో అత్యంత వెనుకబడిన ఉపవర్గాల వారికి రాష్ట్ర స్థాయి కోటాలో ప్రత్యేక కోటా కేటాయించవచ్చు అని ధర్మాసనం గురువారం తీర్పు హర్షించదగ్గ విషయమని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నియోజక వర్గం కన్వీనర్ పెరికే మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



మెమొంటోలు పంపిణీ చేస్తున్న రిటైర్డ్ హెచ్‌ఎం రామ్‌భూపాల్‌రెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): విద్యార్థి దశలో కష్టపడి చదువుకోవడంతో మంచి భవిష్యత్ ఉంటుందని రిటైర్డ్ హెచ్‌ఎం రామ్‌భూపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో శుక్రవారం పదో తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులు మెమొంటోలు, ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకుని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. హెచ్‌ఎం వై మాలతి మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న రిటైర్డ్ హెచ్‌ఎం రామ్‌భూపాల్‌రెడ్డి సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యం వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎం చాంద్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతం



మాట్లాడుతున్న వైద్యాధికారి సునీత

దొనకొండ: పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగిస్తే శ్రేష్టకరమని వైద్యాధికారి కె.సునీత సూచించారు. శుక్రవారం స్థానిక బేతేలుపురం– 2 అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ వారోత్సవాల కార్యక్రమం కార్యకర్త జయమణి నిర్వహించారు. కార్యక్రమానికి వైద్యాధికారి సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేది వరకు తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం జరుగుతుందని జయమణి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుంచి 2 సంవత్సరాల వరకు తల్లి పాలే శ్రేష్టమని తల్లులకు వివరించారు. గర్భిణులకు, బాలింతలకు సూచన, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లీలాబాయి, సీహెచ్ఓ ఇన్యాసమ్మ, రూతు, అంగన్‌వాడీ టీచర్లు జయమణి, పద్మబాయి, గర్భిణులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలతో బహుళ ప్రయోజనం



ఔషధ మొక్కల గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

ముండ్లమూరు: ఔషధ మొక్కలతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఎంఈఓ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు 12 రకాల జాతీయ ఔషధ మొక్కల ప్రయోజనాల గురించి శుక్రవారం విద్యార్థులకు వివరించారు. జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆయుష్ మంత్రిత్వ శాఖ వారి సహకారంతో ఐఈఈఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 25 ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటేందుకు అవకాశం లభించినట్లు తెలిపారు. ఔషధ మొక్కల ప్రాధాన్యత వాటి ప్రయోజనాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఔషధ మొక్కల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కిరణ్‌చంద్, హెచ్‌ఎం ఎల్. మాధవీలత, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Devarajugattu(V),MARKAPUR, Prakasam Dt.-523320
(Approved by AICTE & Affiliated to JNTUK –KAKINADA)
Cell: 9153019999, 9666301309 Email: principal@kits-anna.com

ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2024-2025
For 1st B.TECH CATEGORY-B (NON-NRI & NRI CONVERTED TO NON-NRI SEATS)

Applications are invited from eligible candidates for admission into I-B.Tech, under Category –B- seats for the Academic Year 2024-25 for the following courses.

B.Tech	ECE	CSE	AI&MI	CIVIL	CAI	CSM	CSD
Intake	90	240	60	30	60	60	60
Category 'B' Seats	27	72	18	9	18	18	18

Applications can be obtained from the college office or from the college website. Filled in applications along with copies of relevant certificates shall be submitted in the college on or before 04/08/2024.
Admissions will be made as per the A.P.S.C.H.E., Guidelines.
PRINCIPAL

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)
Office mail : sakshiongads@gmail.com